

# మీ సంఘకాపరికెలా సహాయపడగలరు

ఆశీష్ రాయిచూర్

**ఉచిత పంపిణీ కోసం మాత్రమే**

ఆల్ పీప్పుల్స్ చర్చ్ & వరల్డ్ ఔట్రీచ్, బెంగళూరు, ఇండియా వారిచే ముద్రించబడి పంపిణీ చేయబడుతుంది.
ఇప్పటి ముద్రణ 2023

**సమాచారం కోసం**

All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

ఫోన్: +91-80-25452617
ఇమెయిల్: **bookrequest@apcwo.org**
వెబ్ సైట్: **apcwo.org**

ప్రత్యేకంగా ప్రస్తావిస్తే తప్ప ఇందులో వాడిన వాక్యభాగాలన్నీ బైబిల్ సొసైటీ వారు ప్రచురించిన పరిశుద్ధ గ్రంథం నుండి తీసుకోబడ్డాయి.

**ఆర్థిక భాగస్వామ్యం**

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి **apcwo.org/give** వెబ్సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్ భాగస్వామ్యం" అనే పేజీ చూడండి! కృతజ్ఞతలు.

**ఉచిత వనరులు, సంబంధిత వెబ్సైట్స్**

**ప్రసంగాలు:** apcwo.org/sermons | **పుస్తకాలు:** apcwo.org/books | **చర్చ్ యాప్:** apcwo.org/app
**బైబిల్ కాలేజీ:** apcbiblecollege.org | **ఇలెర్నింగ్:** apcbiblecollege.org/elearn
**కౌన్సేలింగ్:** chrysalislife.org | **సంగీతం:** apcmusic.org
**మినిస్టర్స్ ఫెలోషిప్: pamfi.org** | **ఎపిసి వరల్డ్ మిషన్స్: apcworldmissions.org**



# మీ సంఘకాపరికెలా
# సహాయపడగలరు

# విషయ సూచిక


పరిచయం

1. సంఘుకాపరి, సంఘు సిబ్బంది లక్ష్యాలు 1

2. మీ సంఘుకాపరికెలా సహాయపడగలరు 4

3. మీ సంఘుకాపరి మానవమాత్రుడు 15

# పరిచయం

బలమైన వ్యక్తులున్న బలమైన సంఘాన్ని నిర్మించాలనే కోరికతో, "మీ సంఘకాపరికెలా సహాయపడగలరు" అనే సందేశాన్ని పంచుకుంటున్నాను. ఇలా చేయడంలో నా హృదయంలోని ప్రేరణను మీరు అర్థం చేసుకో గలరని నేను నమ్ముతున్నాను. ఈ పుస్తకంలోని సందేశం వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించింది కాదు. నేనెవరితో నైనా ఒక సమస్యను పరిష్కరించుకోవలసి వచ్చినట్లయితే, పుస్తకం ద్వారా కాక, ముఖాముఖిగా పరిష్కరించుకొన గలను.

మనలో తల్లిదండ్రులైన వారికొక విషయం తెలుసు, పిల్లల్ని పెంచే క్రమంలో మనం చాలా మటుకు వాళ్లమీద ప్రేమ కురిపించినా, వాళ్లను దండిస్తూ దెబ్బలు కొట్టిన సందర్భాలు కొన్నైనా ఉండే ఉంటాయి! ఇది మనం వాళ్లను ద్వేషిస్తున్నామని కాదు గానీ, వాళ్లను బలమైన వ్యక్తులుగా పెంచాలని కోరుకుంటున్నందువల్లనే. అదే విధంగా, మనం సంఘంలో బలమైన వ్యక్తుల్ని తయారుచేయాలని కోరుకుంటునప్పుడు దేవుని ఆలయంలో వారెలా ఉండాలో ఏం చేయాలో వారికి బోధించవలసిన అవసరముంది.

**1 తిమోతికి 3:15**

**అయినను నేను ఆలస్యము చేసినయెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది.**

స్థానిక సంఘంలో సంఘస్థులు యుక్తమైనరీతిలో ప్రవర్తించాలని పౌలు తిమోతికి చెబుతున్నాడు. అంటే, దేవుని మందిరంలో ప్రవర్తించవలసిన విధానం ఒకటుందనీ, దాన్ని విశ్వాసులకు బోధించవలసిన అవసరముందనీ పౌలు చెబుతున్నాడు. ఈ విషయంమీద విస్తృతమైన బోధ లేకపోవడం, ఎవరికి వారు తమ ఆలోచనలు సరైనవి అనుకొనడం దురదృష్టకరం. సంఘంలోని వ్యక్తులు తమ మనసుల్లో ఏముంటుందో దాన్నే చేస్తూ, చివరికి సంఘాన్ని ఎటుబడితే అటు లాగుకొని వెళ్తున్నారు, సంఘం ఎక్కడికెళ్తుందో తెలియడంలేదు! ఎవరికి వారు తాము సరైనది అనుకున్నది చేసేటట్లయితే, మందిరంలో అల్లరి, కల్లకల్లోలం నిండి ఉంటాయి. అయితే దేవుడు అల్లరికి కర్త కాడు.

**1 కొరింథీయులకు 1:10**

**సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడు కొనుచున్నాను.**

ఈ విషయం గురించి లేఖనంలో ఉన్నది ఒక విజ్ఞప్తి లేక సూచన కాదు, స్వయంగా దేవుని అధికారపూర్వక ప్రేరణ నుండి వచ్చిన ఆదేశం. ఇక్కడ ప్రభువు అపొస్తలుడైన పౌలు ద్వారా స్థానిక సంఘానికి ఆదేశాలిస్తున్నాడు:

- మీరందరూ ఏకాభిప్రాయంతో మాట్లాడాలి. (ఇది అసాధ్యమైనదిగా కనబడవచ్చు.)
- మీలో భేదాభిప్రాయాలు (విభజనలు లేదా మనస్పర్థలు) ఉండకూడదు.
- మీరందరూ (పూర్తి సమ్మతితో) ఐకమత్యంగా ఉండాలి.
- మీకందరికీ ఒకే తీర్మానం, ఒకే లక్ష్యం, ఒకే అభిప్రాయం ఉండాలి.

మనం కొరింథులోని సంఘాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు, అది నేడు మన సంఘాలెలా ఉన్నాయో వాటికి “అచ్చు” లాగానే కనబడుతోంది. అక్కడ సరైనవి కాని విషయాలు అనేకం ఉన్నాయి. సంఘంలో కొందరు తాము అపొల్లో మనుషులమని చెప్పుకొంటున్నారు, మరికొందరు తాము పౌలు మనుషులమని చెప్పుకొంటున్నారు. వివాహం గురించీ, విగ్రహాలకు పెట్టిన ఆహారపదార్థాల గురించీ, భాషల్లో మాట్లాడడం గురించీ, ఆత్మ అనుగ్రహించే కృపావరాల గురించీ భిన్నమైన అభిప్రాయాలున్నాయి. అన్నిటికంటె తీవ్రమైన నేరం, రొట్టె ద్రాక్షారసం బల్ల దగ్గర ఎవరికి వారు తమకు కావలసినదానికంటె ఎక్కువ మొత్తంలో తీసుకొనడం! వీరు ప్రవర్తిస్తున్నదానిగురించి, సంఘంలో వీరు ప్రవర్తించవలసిన విధానంగురించి పౌలు వారిని హెచ్చరించక తప్పదు (1 కొరింథీయులకు 11:17-33). ఈ ప్రకారంగా పౌలు వేర్వేరు నేపథ్యాలనుండి వచ్చిన మనుషులకు వారు ఏకాభిప్రాయంతో మాట్లాడాలని, వారిలో వారికి విభజనలుండ కూడదని, అందరూ కలిసి ఐకమత్యంతో ఉండాలని, వారిలో ఏకమనసు ఒకే అవగాహన  ఏకాభిప్రాయం ఒకే తీర్మానం ఉండాలని వ్రాస్తున్నాడు.

మనం ఏదైనా చేయాలని ప్రభువు మనకాజ్ఞాపిస్తున్నట్లయితే దాన్ని చేయడం సాధ్యమైన పనేనని నేను నమ్ముతున్నాను, ఎందుకంటే మనం చేయలేనిదాన్ని చేయమని ఆయన ఆజ్ఞాపించడు కాబట్టి. మనం చేయలేనిదాన్ని ఆయన మనకప్పగిస్తున్నట్లయితే,  ఆయన మనల్ని ఊరికే విసిగించడమవుతుంది. సంఘం ఎలా ఉండాలని పౌలు చెబుతున్నాడో అటువంటి సంఘంగా ఉండడం మనకు సాధ్యమే, ప్రతి సంఘకాపరి తన సంఘం ఇలాగే ఉండాలని కోరుకుంటాడు.

దేవుడు దీవించును గాక !

ఆశీష్ రాయిచూర్

# 1
# సంఘకాపరి, సంఘ సిబ్బంది లక్ష్యాలు

మీరు మీ సంఘకాపరికెలా సహాయపడగలరనే విషయాన్ని చర్చించడానికి పూర్వం, ఒక సంఘకాపరి, ఆ సంఘసిబ్బంది లక్ష్యాలను మనం ముందుగా అర్థం చేసుకుందాం.

**యిర్మీయా 3:15**

**నాకిష్టమైన కాపరులను మీకు నియమింతును, వారు జ్ఞానముతోను వివేకముతోను మిమ్ము నేలుదురు.**

దేవుని హృదయానుసారమైన కాపరులుగా, సంఘకాపరులు లేఖనమైన దేవుని వాక్యం నుండి ఆయన ప్రజలకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, వివేకాన్ని అందించాలి, ఏ ఇతర ఆధారాలనుండి కాదు. దేవుని పరిశుద్ధాత్మ నుండి కలిగే జ్ఞానవివేకాల్ని సంఘకాపరి అందించాలి.

**ఎఫెసీయులకు 4:11-13**

**11-12 మనమందరము విశ్వాసవిషయములోను దేవుని కుమారునిగూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణపురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను.**

**13 పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుట కును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులను గాను ఉపదేశకులనుగాను నియమించెను.**

లేఖనంలోని ఈ వాక్యభాగం సంఘకాపరి కర్తవ్యాన్ని, వాక్యపరిచర్యలో నిమగ్నమై ఉన్న వారి కర్తవ్యాన్ని వర్ణిస్తోంది. సంఘపరిచర్య సంఘకాపరి పని కాదు—అది మీరు చేయవలసిన పని! మీరూ పరిచారకులే. సంఘంలో మీ ప్రక్కనే కూర్చొనే వ్యక్తి మీతోబాటుగా పరిచర్య చేయాలి—సంఘకాపరి కాదు, బోధకుడు కాదు, సువార్తికుడు కాదు, ప్రవక్త కాదు, అపొస్తలుడు కాదు—ఈ అయిదంచెల పరిచర్యయొక్క బాధ్యత పరిచర్య కొనసాగేలా పరిశుద్ధుల్ని సిద్ధపర్చడం. వాస్తవానికి సంఘకాపరి "కర్తవ్యం" లేదా "ఉద్యోగం" చాలా సులుపైనది—అది మిమ్మల్ని సిద్ధపర్చడం. ఆ కర్తవ్యాన్ని కొనసాగించవలసినవారు మీరే! మీరు కేవలం సంఘసభ్యులు మాత్రమే కారు, పరిచారకులు కూడా. మీలో కేవలం "సంఘసభ్యుడి మనస్తత్వం" ఉండకూడదు, మీరు సర్వ శక్తిమంతుడైన దేవుని పరిచారకులు, ఇక్కడ మీరు పరిచర్య చేయడం కోసం సిద్ధపడుతుకున్నారు, అంటే క్రీస్తు శరీరానికి (సంఘానికి) క్షేమాభివృద్ధి కలిగించడంలో *"మనమనందరము విశ్వాస విషయములోను*

*... క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు"* (ఎఫెసీయులకు 4:11-13). అందుచేత సంఘకాపరిగా సంఘసిబ్బందిగా మన బాధ్యత పరిశుద్ధులు పరిచర్యను కొనసాగించేలా వారిని క్రీస్తు సంపూర్ణతలోకి సిద్ధపర్చడం. దేవుడు తన రాజ్యంలో ప్రతి విశ్వాసీ ఒక పరిచారకుడుగా ఉండాలని కోరు కుంటున్నాడు.

**కొలస్సీయులకు 1:28**

**ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి (*టెలియోస్*) ఆయన యెదుట నిలువబెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతోను మేము ప్రతి మనుష్యునికి బుద్ధిచెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము.**

సంఘకాపరులు ఉపదేశించేది బోధించేది కాలక్షేపం కోసం కాదు, విశ్వాసుల్ని క్రీస్తులో సంపూర్ణుల్ని చేయడం కోసం. లేఖనంలో ఉపయోగించబడిన *'టెలియోస్'* అనే గ్రీకు పదం సంపూర్ణంగా ఎదిగిన మనిషిని సూచిస్తోంది. ప్రతి విశ్వాసిని పరిణతికి నడిపించడం మన లక్ష్యం—అంటే ప్రతి విశ్వాసి క్రీస్తులో సంపూర్ణంగా ఎదిగిన మనిషిగా ఉండేలా చూడడం. మనం క్రీస్తులో శిశువులవంటివారిని ఆహ్వానిస్తున్నాం, అయితే వారు అలాగే ఉండిపోవాలని మనం కోరుకొనడంలేదు. ప్రతి విశ్వాసిని క్రీస్తులో సంపూర్ణవ్యక్తిగా మలచడమే సంఘ కాపరి బాధ్యత. అందులో మనం విఫలమైనట్లయితే సంఘకాపరులుగా సంఘనాయకులుగా మన పిలుపులో విఫలమైనట్లే లెక్క.

## సంఘకాపరి ప్రతి విశ్వాసి జీవితంలో నిర్వర్తింపవలసినవి

సంఘకాపరి సంఘంలోని ప్రతి విశ్వాసి జీవితంలో నెరవేరాలని కోరుకుంటున్న విషయాలు నాలుగు ఉన్నాయి. సంఘకాపరులు విశ్వాసిలో ఎదిగి అభివృద్ధి చెందాలని కోరుకొనే విషయాలు:

- **వాక్యం:** సంఘంలో ప్రతి ఒక్కరూ వాక్యంలో బలమైనవారుగా ఉండాలని సంఘకాపరులు కోరుకోవాలి.
- **ఆత్మ:** సంఘంలో ప్రతి ఒక్కరూ ఆత్మలో బలమైనవారుగా ఉండాలని సంఘకాపరులు కోరుకోవాలి.
- **క్రీస్తు వంటి స్వభావం:** సంఘంలో ప్రతి ఒక్కరూ క్రీస్తు వంటి స్వభావాన్ని పెంపొందించుకోవాలని సంఘకాపరులు కోరుకోవాలి.
- **పరిచర్య:** సంఘంలో ప్రతి ఒక్కరూ పరిచర్యకు సిద్ధపడాలని సంఘకాపరులు కోరుకోవాలి.

**గలతీయులకు 1:10**

**ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొనజూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్ట గోరు చున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోషపెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును.**

సంఘకాపరులుగా, దేవుని పరిచారకులుగా మనకున్న పిలుపుయొక్క ఉన్నతప్రమాణాన్ని అర్థం చేసుకోవాలి. గలతీయులకు 1:10 ప్రకారం, మేము మనుషుల్ని సంతోషపెట్టేటట్లయితే దేవుని సేవకులం కానే కాదు. సంఘ కాపరులుగా ఇక్కడున్నది మేము మనుషుల్ని సంతోషపెట్టడం కోసం కాదు. అందుచేత, మీరు సంతోషంగా ఉండడం కోసం సంఘానికి వచ్చినట్లయితే మీరు సరైన చోటుకు వచ్చినట్టు కాదు, ఎందుచేతనంటే మేము మనుషుల్ని సంతోషపెట్టేవారమైతే, దేవుని సేవకులం కాలేము. కేవలం మిమ్మల్ని సంతోషపెట్టడం కాక, మీరు ఎదిగేలా చేయడమే మా లక్ష్యం. అయితే ఈ ప్రక్రియలో మీకు సంతోషం కలిగినట్లయితే అది కొంతవరకు మాత్రమే! పైగా, మీరు మీ సంఘకాపరిని మీ సంఘాన్ని ప్రేమించడం ప్రారంభిస్తారేమో, అయితే మా లక్ష్యాలు ఇవి కావు. మిమ్మల్ని క్రీస్తులో సంపూర్ణులుగా చేయడమే మా లక్ష్యం. మేము మనుషుల్ని సంతోషపెట్టే వారుగా మారిన రోజున దేవుని సేవకులుగా ఆగిపోయినట్టు లెక్క.

# 2
# మీ సంఘకాపరికెలా సహాయపడగలరు?

ఈ క్రింది సూచనలు కేవలం సంఘకాపరికి మాత్రమే కాక, మిమ్మల్ని సేవిస్తున్న సంఘసిబ్బంది అందరికీ వర్తిస్తాయి.

## మీ సంఘకాపరి తన సాక్ష్యాన్ని కాపాడుకొనేలా సహాయపడండి

**1 తిమోతికి 3:2**

**అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును, స్వస్థబుద్ధి గలవాడును, మర్యాదస్థుడును, అతిథిప్రియుడును, బోధింపతగినవాడునైయుండి...**

**తీతు 1:6,7**

**6 ఎవడైనను నిందారహితుడును, ఏకపత్నీపురుషుడును, దుర్వ్యాపారవిషయము నేరము మోపబడని వారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలు గలవాడునైయున్న యెడల అట్టివానిని పెద్దగా నియమింపవచ్చును.**
**7 ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకునివలె నిందారహితుడై యుండవలెను. అతడు స్వేచ్ఛా పరుడును, ముక్కోపియు, మద్యపానియు, కొట్టువాడును, దుర్లాభము ఆపేక్షించువాడును కాక ...**

1 తిమోతికి 3:2 ప్రకారం, ఆధ్యాత్మిక పర్యవేక్షకుడు “నిందారహితుడు” అయ్యుండాలి. లేఖనం ఇంకా దేవుని పరిచర్యలో ఉన్న పురుషుడుగానీ లేదా స్త్రీగానీ కలిగి ఉండవలసిన అర్హతలగురించి చెబుతున్నది. దేవుడు కోరుకుంటున్న మొదటి అర్హత ఆధ్యాత్మిక నాయకుడు నిందారహితుడై ఉండడం, అంటే ఎవరూ అతనివైపు వేలెత్తి చూపే పరిస్థితి, అతడిని నిందించే పరిస్థితి ఉండకూడదు. నాయకుడి సాక్ష్యం తిరుగులేని విధంగా దోషరహిత మైనది అయ్యుండాలి.

**2 కొరింథీయులకు 6:3-5**

**3 మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను అభ్యంతరమేమియు కలుగజేయక**
**4 శ్రమలయందును ఇబ్బందులయందును ఇరుకులయందును**
**5 ... మిగుల ఓర్పుగలవారమై**

“ఏ విషయములోనైనను అభ్యంతరమేమియు” లేకపోవడం సంఘకాపరులుగా సంఘసిబ్బందిగా దేవుని పిలుపును స్వీకరించడానికుండవలసిన అత్యున్నత ప్రమాణం. మేము నిందారహితమైన జీవితాన్ని జీవించ వలసి ఉన్నాం—మా పరిచర్యనెవరూ నిందించకుండా ఉండడానికి—ఏ విషయంలోను ఏ అభ్యంతరానికి తావు నివ్వకుండా మా పరిచర్యను నిర్వహించేవారుగా ఉండాలి. ఇందుకు మీ సహాయం మాకు అవసరం.

**సామెతలు 22:1**
**గొప్ప ఐశ్వర్యముకంటె మంచి పేరును**
**వెండి బంగారములకంటె దయయు కోరదగినవి.**

సంఘకాపరి సాక్ష్యాన్ని కాపాడడానికి మీరు సహాయపడగలిగిన కొన్ని ఉదాహరణల్ని ఇప్పుడు మనం పరిశీలించుదాం.

- మీరు మహిళ అయినట్లయితే, దయచేసి మీరు మీ సంఘకాపరిని అతని కార్యాలయంలో అక్కడ అందరూ ఉన్నప్పుడు మాత్రమే కలుసుకోవాలి. మీ సంఘకాపరిని సమయం కాని సమయంలో స్థలం కాని స్థలంలో కలుసుకోడానికి అనుమతి అడగవద్దు. మీకున్న అవసరం నిజమైనదే అయ్యుండ వచ్చు, అయితే స్థలంకాని స్థలంలో కలుసుకోవాలని మీ సంఘకాపరికి అసౌకర్యం కలిగించవద్దు. సంఘకాపరి బహిరంగ స్థలంలో కప్పు కాఫీ త్రాగుతూ ఏ మహిళకైనా సలహా ఇస్తున్నప్పుడు బయటినుండి చూసేవారికి అదెలా ఉంటుందో ఆలోచించండి. సంఘకాపరికి పరిచయమున్న వారు ఎవరైనా అది చూసి, భార్యాపిల్లలున్న ఈ మనిషి ఒంటరిగా ఎవరో మహిళతో మాట్లాడుతున్నాదేమిటి అని విస్మయపడవచ్చు. ఈ సలహా కార్యక్రమం ఇంకా ఎక్కువసేపు కొనసాగవలసి ఉంటుందని ఊహించుకుందాం. సంఘకాపరి సాక్ష్యం ఇంకా ఎక్కువ ప్రమాదంలో పడుతుంది. మీ సమస్య ఎంత తీవ్రమైనదైనా కావచ్చు, సంఘకాపరిని కలుసుకొని సలహా స్వీకరించడానికి అతని కార్యాలయమే అనుకూలమైన స్థలం. లేనట్లయితే మీరు దైవజనుడి సాక్ష్యాన్ని పాడుచేసిన వారవుతారు.

- మీరు మహిళ అయినట్లయితే, దైవజనురాలినుండి లేదా సంఘపరిచర్యలో ఉన్న మహిళనుండి సహాయాన్ని కోరుకొనడం మంచిది.

- సంఘకాపరి గురించి లేదా సంఘం గురించి ఏవిషయాన్నైనా నూటికి నూరుశాతం పరిపూర్ణమని చెప్పవద్దు, లేదా వాదించవద్దు. మీరు ఏ విషయం గురించి చెబుతున్నారో ఆ విషయం గురించి పూర్తిగా నిశ్చయత లేనప్పుడు దానిగురించి చెప్పవద్దు. ఉదాహరణకు, మీ సంఘకాపరి అమెరికా దేశంనుండి మన దేశానికి తిరిగి వచ్చినట్లయితే సంఘపరిచర్య కోసం అతనినుండి డాలర్లు వస్తాయని ఊహించుకోవద్దు. ఏ విషయం గురించైనా మాట్లాడేముందు వాస్తవాల్ని కచ్చితంగా తెలుసుకోండి! మా సంఘం విషయంలో తొంబయి-తొమ్మిది శాతం డబ్బులు మన దేశంలోనుండి వచ్చినవే–సంఘంలో దశమ భాగాలు కానుకలు విరాళాలద్వారా. మేము ప్రపంచంలోని ఏ సంఘాలనుండి సహాయం అందు కొనడం లేదు.

- మీ సంఘకాపరి పరిచర్య గురించి, లేదా మీ సంఘం గురించి అతిశయోక్తులు చెప్పవద్దు. ఉదాహరణకు, మీ సంఘం ఎనిమిది మంది పిల్లలతో అనాథ శరణాలయాన్ని నడిపిస్తున్నట్లయితే, "మా సంఘం నడిపిస్తున్న అనాథ శరణాలయంలో చాలా మంది పిల్లలున్నారు" అని అతిశయోక్తులు చెప్పవద్దు.

## మీ సంఘకాపరి తన సమయాన్ని కాపాడుకొనేలా సహాయపడండి

**ఎఫెసీయులకు 5:15,16**

**15,16 దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి.**

"సమయమును పోనియ్యక సద్వినియోగము చేసి" కొనాలని ఎఫెసీయులకు 5:15,16 వచనం మనకు తెలియ జేస్తోంది. మనం ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయం చాలా విలువైనది, మనందరికీ చాలా ముఖ్యమైనది. మా సంఘంలో సిబ్బంది వారంలో కనీసం నలభై గంటలు పనిచేయవలసి ఉంటుంది. సంఘకాపరి, సంఘసిబ్బంది తమ సమయాన్ని కాపాడుకొనేలా మీరు వారికి సహాయపడగలరు.

- దయచేసి మీ సంఘకాపరిని కార్యాలయ పనివేళల్లోనే కలుసుకోండి. సంఘకాపరి కార్యాలయ వేళల్లో (ఉదయం 8:30 నుండి సాయంత్రం 6:30 వరకు) తన కార్యాలయంలోనే ఉన్నట్లయితే, మీరు మీ పని పూర్తిచేసుకొని సంఘకాపరిని కలుసుకొనడం కోసం సంఘకాపరిని 7:30 వరకు కార్యాలయంలో ఉండమని అడగవద్దు. ఇది మీకు అనుకూలమైన సమయమే కావచ్చుగానీ, సంఘకాపరికి కాకపోవచ్చు. కొన్నిసార్లు సంఘకాపరులు ఎక్కువ సేపు కార్యాలయంలోనే ఉండి మనుషుల్ని కలుసుకుంటూ ఉండడం జరగవచ్చు, అయితే వారికి కూడా కుటుంబాలుంటాయనే విషయాన్ని గుర్తించండి. మీరు వైద్యుడిని కలుసుకోవాలనుకున్నప్పుడు వైద్యుడు అనుమతించిన సమయంలోనే కలుసుకుంటారని, అవసరమైతే మీరు సెలవుపెట్టి వైద్యుడిని కలుసుకుంటారని గుర్తుంచుకోండి. అదే విధంగా మీ సంఘకాపరిని చూడండి. మీకు ఆధ్యాత్మిక అవసరత ఉన్నట్లయితే, అది మీరు మీ సంఘకాపరిని కలుసుకో వలసినంత తీవ్రమైనదైనట్లయితే మీరు సెలవుపెట్టి లేదా తగిన సర్దుబాట్లు చేసుకొని మీ సంఘకాపరిని కలుసుకోండి, మీకోసం మీ సంఘకాపరి వేచి ఉండేలా చేయవద్దు.

- మీకేమైనా ఆలోచన ఉన్నట్లయితే, దాన్ని చేయాలని మీ సంఘకాపరిని అడగవద్దు! మీ సంఘకాపరికి అనేక ఆలోచనలు, సూచనలు ఉండవచ్చు. అయితే పరిచర్య విషయంలో మీకేమైనా ఆలోచన ఉన్నప్పుడు మీ ఆలోచనల్ని మీ సంఘకాపరి కార్యరూపంలో పెట్టాలని ఎదురుచూడవద్దు. చాలసార్లు అనేకులు సంఘకాపరి దగ్గరకు అనేక ఆలోచనలతో వస్తారు, తమ ఆలోచనల్ని సంఘ కాపరి ద్వారా కార్యరూపంలో పెట్టాలనుకుంటారు. నిజంగా మీ హృదయంలో బలమైన ప్రేరణ ఉన్నట్లయితే, మీ సంఘకాపరి అనుమతితో మీరే చొరవ తీసుకొని చేయవచ్చు.

- పుస్తకసమీక్షలు చేయాలని దయచేసి మీ సంఘకాపరిని అడగవద్దు. సంఘకాపరికి సమయం చాలకపోయినందున చదవవలసిన చాలా పుస్తకాలు ఇంటిలో ఉండవచ్చు!

- ఇతర వృత్తినిపుణులు ఇతర సేవాసంస్థలు చేసే పనుల్ని చేయాలని దయచేసి మీ సంఘుకాపరిని అడగకండి, ఉదాహరణకు పెళ్లిసంబంధాలు, ఇళ్లు పొలాల క్రయవిక్రయాల్లో సహాయం చేయాలని అడగడం. మీరొకవేళ మరొక చోటుకు బదిలీ అవుతున్నట్లయితే, అక్కడున్న సంఘుకాపరికి మీకు ఇళ్లు వెతికిపెట్టే పని అప్పగించకండి. సంఘు కాపరులు మీకు సేవలందించడానికే ఉన్నారు గానీ, ఇళ్లు వెతికిపెట్టేటటువంటి సేవలు కాదు. మీకు తగిన జీవితభాగస్వామిని వెతికిపెట్టాలని మీ సంఘుకాపరిని విసిగించకండి. మీకు తగిన వ్యక్తి ఉన్నారని మీ సంఘుకాపరి తలంచినట్లయితే సంఘుకాపరి మీకు సూచించవచ్చు, అయితే సంఘుకాపరిని వత్తిడి చేయవద్దు.

## మీ సంఘుకాపరి తన కుటుంబాన్ని కాపాడుకొనేలా సహాయపడండి

**మత్తయి 26:31 (జెకర్యా 13:7 నుండి ఎత్తి వ్రాయబడినది)**

**అప్పుడు యేసు వారిని చూచి –ఈ రాత్రి మీరందరు అభ్యంతరపడెదరు, ఏలయనగా –గొఱ్ఱెలకాపరిని కొట్టుదును, మందలోని గొఱ్ఱెలు చెదరిపోవును అని వ్రాయబడియున్నది.**

- శత్రువు గొఱ్ఱెలకాపరిని కొట్టినట్లయితే, గొఱ్ఱెల్ని చెదరగొట్టగలడు. చాలామందికి పరిచర్య "ఆకర్షణీయంగా" కనబడవచ్చు—బహుశా ఇందుకు కారణం సంఘుకాపరి ప్రతి ఆదివారంనాడు 50 నిమిషాలపాటు మాట్లాడడం, సంఘుమంతా ఆసక్తిగా వినడం అయ్యుండవచ్చు. సంఘుకాపరి పలు పుస్తకాలు రచించిన రచయిత అయ్యుండవచ్చు, లేదా తన ప్రసంగాల్ని CD రూపంలో లేదా టేపుల ద్వారా అమ్మే ప్రముఖవ్యక్తి అయ్యుండవచ్చు. ముందుగా సాతాను తీవ్రమైన దాడులు చేసేది మిమ్మల్ని పరిచర్యలో ముందుకు నడిపించే వ్యక్తుల మీదనేనని అర్థంచేసుకోండి. కాపరిని కొట్టి, గొఱ్ఱెల్ని పాడుచేయడమే సాతాను ఉద్దేశం. అందుచేత మీరు మీ సంఘుకాపరికి మిమ్మల్ని సేవించే సంఘుపరిచారకులకు ఇచ్చే గొప్ప బహుమానాల్లో ఒకటి వారికోసం, వారి కుటుంబాల కోసం క్రమంగా ప్రార్థించడం - వారికి మీ ప్రార్థనలు అవసరం. వారిచుట్టూ ఉండి వారిని కాపాడండి. మీ ప్రార్థనలద్వారా వారికి కవచంగా ఉండండి. "మా సంఘుకాపరి మీద నువ్వు బాణం వేయాలనుకుంటే నన్ను దాటుకొని వెళ్లు. నేనిక్కడ నిలబడి ఉన్నాను" అని అపవాదితో చెప్పండి.

## బాధ్యతలు అప్పగించబడిన నాయకుల్ని గౌరవించండి, వారితో కలిసి పనిచేయండి

- మీ సంఘుకాపరి ఒక్కరే అన్ని పనులూ చేయలేరు. సంఘుంలో ఇతర నాయకులనేకులకు పలు బాధ్యతల్ని లేదా పలు పరిచర్యల్ని అప్పగించడం జరుగుతుంది. మీరు చేయగల ఉత్తమమైన పని ఈ నాయకుల్ని గౌరవించడం, వారికి సహకరించడం, వారితో కలిసి పనిచేయడం. సంఘుంలో బాధ్యతలు అప్పగించబడినవారిని గౌరవించడం—ఇది మీరు మీ సంఘుకాపరికి చేసే సహాయం. ఉదాహరణకు, ఈ బాధ్యతలు అప్పగించబడినవారిలో సంఘుస్థుల యోగక్షేమాలు అడిగి

తెలుసుకొనే వ్యక్తి  ఉండవచ్చు, సండే స్కూల్ బోధించే వ్యక్తి ఉండవచ్చు, చిన్న బృందాన్ని నడిపించే వ్యక్తి ఉండవచ్చు, యువజనుల పరిచర్యలో ఉన్న వ్యక్తి ఉండవచ్చు, ఆరాధనాక్రమంలో తోడ్పడే వ్యక్తి ఉండవచ్చు, ఇంకా ఇటువంటి ఇతర బాధ్యతలు నిర్వహించేవారు ఉండవచ్చు. మీరు ఏ విషయం గురించైనా మాట్లాడాలనుకున్నప్పుడు, ఆ రంగానికి సంబంధించిన నాయకుడిని విస్మరించి, తిన్నగా సంఘ కాపరి దగ్గరకు వెళ్లే ప్రయత్నం చేయవద్దు. వివిధ పరిచర్యలు చేయడం కోసం నియమించబడిన వారిని గౌరవించండి. వారితో సమస్యలగురించి చర్చించి, వారిని పరిష్కరించనివ్వండి. ఫలాని పరిచర్యలో ఉన్న ఫలాని వ్యక్తి అనుభవంలేదని తలంచకండి. మీరు వారికి సమస్యల్ని పరిష్కరించే అవకాశాన్నివ్వనప్పుడు వారికి ఏ పరిచర్యలో అనుభవం అవసరమో దాన్ని వారు పొందకుండా చేసినవారవుతారు. సంఘకాపరికి సంఘనాయకులమీద పూర్తి విశ్వాసం ఉంటుందని గుర్తుంచు కోండి, ఆయన మీనుండి వినడానికి ముందే, మీగురించి వారినుండి వింటారు.

**1 తిమోతికి 5:17-19**

**[17] బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను.**

**[18] ఇందుకు –నూర్చెడి యెద్దు మూతికి చిక్కము వేయవద్దు అని లేఖనము చెప్పుచున్నది. మరియు పనివాడు తన జీతమునకు పాత్రుడు.**

**[19] ఇద్దరు ముగ్గురు సాక్షులుంటేనేగాని పెద్దమీద దోషారోపణ అంగీకరింపకుము.**

## సంఘం పిలుపు, సంఘం దర్శనంతోబాటు నడవండి

**ఆమోసు 3:3**

**సమ్మతింపకుండ ఇద్దరు కూడి నడుతురా?**

**మార్కు 3:25**

**ఒక యిల్లు తనకు తానే విరోధముగా వేరుపడినయెడల, ఆ యిల్లు నిలువనేరదు.**

- స్థానికసంఘంలో భాగంగా ఉన్న ప్రతి ఒక్కరూ దేవుడు సంఘానికి ఇచ్చిన పిలుపు ననుసరించి దర్శనాన్ని అనుసరించి నడవాలి. ప్రతి స్థానిక సంఘానికి ఒక ప్రత్యేకమైన పిలుపు ఉంటుంది, సంఘంలోని ప్రతి ఒక్కరూ ఆ పిలుపు ననుసరించి నడవడం నేర్చుకోవాలి. ఉదాహరణకు, స్థానిక సంఘానికున్న పిలుపు చిన్నబృందాల్ని నడిపించే దర్శనమైనట్లయితే, సంఘస్థులు చిన్నబృందాలు తమకు ఇష్టంలేదని, తాము ఏ చిన్నబృందంలోను చేరలేమని చెప్పకూడదు. సంఘం సామూహికంగా చేస్తున్న పరిచర్య ఇదే, సంఘంలోని ప్రతి ఒక్కరూ ఇందులో బాగస్థులు కావాలి.

- దేవుడు స్థానిక సంఘంకోసం తన ప్రణాళికను వెల్లడిచేస్తూ, వారిచేత కొత్త పరిచర్యలు లేదా కొత్త

కార్యక్రమాలు చేయించాలని కోరుకుంటాడు. కాబట్టి, మీ సంఘకాపరికి సంఘంలోని పరిచర్యల్ని నడిపించే నాయకులకు మీ సహకారాన్నందించండి. సంఘంలో దేవుడు చేయాలనుకుంటున్న క్రొత్త మార్పులకు, కొత్త పరిచర్యలకు అడ్డుపడకండి. సంఘంతోబాటు నడవండి, సంఘం నడుస్తున్న దిశ లోనే నడవండి, సంఘనాయకులకు చేదోడుగా నడవండి.

- మీరు ఏ సంఘానికైనా వెళ్లాలనుకున్నప్పుడు, ఆ సంఘం ఎలా ఉండాలనుకుంటున్నారో ముందుగా మీ మనసులో ఒక అభిప్రాయం ఉంటుంది. ఆ అభిప్రాయం మీరు సంఘంయొక్క దర్శనాన్ని అనుసరించడంలో మిమ్మల్ని ఆటంకపర్చవచ్చు. కాబట్టి మీరు మీ వ్యక్తిగతమైన పట్టికను ప్రక్కన పెట్టి సంఘం ఏ దిశలో నడుస్తుందో ఆ దిశలోనే నడవండి.
- సంఘంతో “డేటింగ్” చేయకండి. సంఘంనుండి మీకేదైనా లభించినప్పుడు లేదా సంఘం మీకు సంతోషాన్నిచ్చినప్పుడు మాత్రమే సంఘానికి వెళ్లేవారిగా ఉండకండి. సంఘం మీకు సంతోషాన్నివ్వని రోజున మీరు సంఘాన్ని వదిలిపెట్టి మరొక చోటుకు వెళ్లేవారిగా ఉండకండి. కేవలం మీరు సంఘం నుండి పొందాలనుకొనేవారుగా మాత్రమే ఉండకండి. సంఘానికి మీరు ఏమివ్వగలరో దాన్నిచ్చేవారుగా ఉండండి, ఎక్కువగా ఇవ్వకపోయినా, పుచ్చుకొనడంకంటె ఇవ్వడం మేలని యేసు చెప్పాడు (అపొస్తలుల కార్యములు 20:35). మీరు కచ్చితంగా సంఘంనుండి పొందేవి ఉంటాయి—జ్ఞాన వివేకాల్ని పొందుతారు, పరిణతి సాధిస్తారు, క్రీస్తులో సంపూర్ణత పొందగలిగే స్థాయిలో ఉంటారు.

## సంఘంయొక్క విశ్వాస ప్రకటనతోబాటు, సంఘబోధతోబాటు నడవండి

**1 కొరింథీయులకు 1:10**

**సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలులేక, యేకమనస్సుతోను ఏకతాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను.**

- సంఘంయొక్క విశ్వాసం, మరియు బోధ “విశ్వాసప్రకటన” లో వ్యక్తమై ఉంటాయి. సంఘస్థాపనకు పూర్వమే దీన్ని సాధారణంగా వ్రాతపూర్వకంగా ఉంచడం జరిగి ఉంటుంది.
- సంఘంయొక్క విశ్వాసప్రకటన “బదలాయింపు” చేయవలసినది కాదు, చర్చకు తావునిచ్చేది కాదు.
- మీరు సంఘంలో చేరాలనుకొనడానికి పూర్వమే సంఘంయొక్క విశ్వాసప్రకటనను చదివి అర్థం చేసుకోండి, సంఘబోధ గురించి ముందుగానే తెలుసుకోండి.
- మీరొకసారి స్థానికసంఘంలో భాగమైన తర్వాత, విశ్వాసప్రకటనను మార్చే ప్రయత్నం చేయకండి. విశ్వాసప్రకటనతోను సంఘబోధతోను మీరు సమ్మతించకపోయినట్లయితే—మీరు

చేయదగినవి రెండు పనులున్నాయి, ఒకటి సంఘంగురించి తెలుసుకొనడం, సంఘంతోబాటు ఎదగడం లేదా ఈ సంఘాన్ని వదిలిపెట్టి మరొక సంఘానికి వెళ్లడం. అక్కడే బలవంతంగా ఉండనక్కర్లేదు.

- సంఘంయొక్క విశ్వాసప్రకటనతోను, సంఘబోధతోను సమ్మతి కుదరని మీ వ్యక్తిగత అభిప్రాయాల్ని వ్యక్తిగతమైనవిగానే ఉండనివ్వండి. ఉదాహరణకు పరిశుద్ధాత్మ బాప్తిస్మం, భాషల్లో మాట్లాడడం దైవిక స్వస్థత మొదలైనవాటితో సంఘంయొక్క విశ్వాసప్రకటన ఏకీభవిస్తున్నప్పుడు సంఘస్థులు కూడా ఏకీభవించాలి. సంఘంయొక్క విశ్వాసప్రకటనతోను సంఘబోధతోను సమ్మతి కుదరని మీ వ్యక్తిగత నమ్మకాలు అభిప్రాయాల్ని ప్రోత్సహించుకొనడానికి దయచేసి సంఘాన్ని ఉపయోగించుకొనవద్దు. సంఘం యొక్క విశ్వాసప్రకటనను విభేదించే మీ అభిప్రాయాల్ని ఉత్తరాలద్వారా ఇ-మెయిల్స్ ద్వారా పంపిస్తూ లేదా సంఘంయొక్క బోధను వ్యతిరేకించే పుస్తకాల నందిస్తూ సంఘకాపరిని సంఘ నాయకుల్ని మీ అభిప్రాయాల కనుకూలంగా మలచుకోవాలనే ప్రయత్నం చేయవద్దు.

## సంఘపరిచారకులు కండి

**ఎఫెసీయులకు 4:11-13**

**[11-12] మనమందరము విశ్వాసవిషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణపురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను.**
**[13] పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుట కును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులను గాను ఉపదేశకులనుగాను నియమించెను.**

- ప్రతి పరిశుద్ధుడు పరిచర్యను చేయడంకొరకు అయిదంచెల పరిచర్య ఇవ్వబడిందని ఎఫెసీయులకు 4:11-13 వచనాలు తెలియజేస్తున్నాయి. ప్రతి విశ్వాసి దేవునికి పరిచర్యచేసే వ్యక్తిగా ఉండాలని సంఘకాపరి కోరుకోవాలి. పరిచర్యకు సిద్ధపడడానికి మీకు కొంత సమయం పట్టవచ్చు, అయితే సంఘకాపరులుగా సంఘనాయకులుగా మీరు సిద్ధపడాలని పరిచర్య చేయాలని మేము కోరుకుంటున్నాం. ఏదో ఒక స్థాయిలో మీరు దేవుణ్ణి సేవించేవారుగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. మీలో ప్రతి ఒక్కరికీ కృపావరాలు నైపుణ్యాలు సామర్థ్యాలు ఉన్నాయి, వీటిని దేవుడు మీకు అనుగ్రహించాడు. దేవుడు తన రాజ్యం కోసం మీరు వీటినుపయోగించాలని కోరుకుంటున్నాడు. సంఘకాపరి మీలో ఉన్న శక్తిసామర్థ్యాల్ని బయటికి తీయాలనుకొనడం జరుగుతుంది. దేవుణ్ణి సేవించండి, ఆయనకు పరిచారకుడుగా ఉండండి. మీరు కొంత కాలం సంఘంలో కూర్చుండి వినడం సరైనదే, అయితే అక్కడనుండి లేచి పరిచర్యలోకి ప్రవేశించండి!
- క్రీస్తు శరీరంలో దేవుడు మీకొక ప్రత్యేకస్థానాన్ని నియమించాడు. దేవుడు మిమ్మల్ని ఉంచిన

స్థానాన్ని గుర్తించండి, సంఘంలో దేవుడు మీకు నియమించిన పరిచర్యను నిర్వర్తించండి. మీరు కేవలం సంఘసభ్యులు మాత్రమే కాదు, మీరు దేవుని పరిచారకులు కూడా. క్రీస్తు శరీరంలో మీ విధులు నిర్వర్తించడం ప్రారంభించండి.

**1 కొరింథీయులకు 12:18**
**అయితే దేవుడు అవయవములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను.**

మీరు పరిచర్య ప్రారంభమయ్యే ముందు, మీరు పాటించవలసిన కొన్ని నియమాలున్నాయి.

- మొదటగా, కృపావరాల కంటె నైతికవర్తన చాలా ముఖ్యమైందని అర్థం చేసుకోండి. సంఘకాపరి మీ నైతికవర్తనను చూచిన తర్వాతనే మీకు కృపాపరిచర్య నప్పగించడం జరుగుతుంది, కృపాపరిచర్యతో బాటు నైతికవర్తన కూడా ఉండాలి. ఉదాహరణకు, మీకు ఏదైనా ప్రత్యేకమైన కృపావరం ఉన్నట్లయితే మీరు దాన్ని ఉపయోగించుకొనే అవకాశాన్ని సంఘకాపరి మీకు కల్పిస్తారు, అదే సమయంలో సంఘకాపరి మీ నైతికవర్తనను కూడా గమనించడం జరుగుతుంది. నైతికవర్తన నమ్మదగిన దైనట్లయితే, సంఘకాపరి మీకు ఇంకా ఎక్కువ అవకాశాలివ్వడం జరగవచ్చు. మీలో పరిణతి చేరవలసిన స్థాయికి ఇంకా చేరలేదనుకుందాం, సంఘకాపరి కొంతకాలం మిమ్మల్ని మీరెక్కడ ఉన్నారో అక్కడే ఉంచవచ్చు. అది వ్యక్తిగతమైన అలవాటు కావచ్చు, లేక మరేదైనా కావచ్చు, లేదా అతిశయంతో కూడిన ప్రవర్తన అయ్యుండవచ్చు, సంఘకాపరి మీలో కోరుకున్న మార్పును చూసేవరకు మిమ్మల్ని అదే స్థానంలో ఉంచవచ్చు. మొదటి రోజునాడే సంఘ కాపరి మిమ్మల్ని పెద్ద స్థానంలో కూర్చోపెట్టకపోవచ్చు! మీరు కోరుకున్న స్థానం మీరు చేరుకున్నప్పుడు అక్కడ నిలబడే నైతికసమర్థత మీలో ఉండాలి, లేనట్లయితే మిమ్మల్ని మీరు బాధపెట్టుకొనేవారుగా ఇతరుల్ని బాధపెట్టేవారుగా ఉంటారు.
- నమ్మకాన్ని నిర్మించుకోండి. మీ సంఘకాపరి మిమ్మల్ని నమ్మాలంటే మీరు నమ్మకస్థులుగా ఉండాలి, ఆ హక్కును పొందవలసిన అవసరముంది.
- అందరి దృష్టి మీమీదనే ఉండాలని కోరుకోకండి. దేవుని మందిరంలో పరిచర్య బాధ్యత అప్పగించబడిన కొందరు సహవిశ్వాసుల మధ్య "మెప్పు" పొందడానికి ఎంతవరకైనా వెళ్తారు. ఇది అందరి దృష్టి తమమీదనే ఉండాలనే కోరికనుండి పుట్టినదే, ఇది చివరకు ప్రజల్ని ప్రభువు దగ్గరకు కాక తమవైపు ఆకర్షించుకొనేలా చేస్తుంది. పరిచారకులుగా మీరు నిశ్చయంగా తెలుసుకొనవలసిన విషయం ప్రజలు మీవైపు ఆకర్షితులు కావడం కాదు, ప్రభువువైపు ఆకర్షితులు కావాలి.
- ముందుగా మీ పరిచర్య గురించి తెలియజేయండి, అప్పుడు ప్రజలు మీ పిలుపును గుర్తించ గలుగుతారు. మీరు చేసే పరిచర్య గురించి తెలియజేయకుండా "నేను అపొస్తలుడిని" అంటూ మీ పిలుపు గురించి ప్రచారం చేసుకోకండి. ఇదెంత హాస్యాస్పదంగా ఉంటుందో ఆలోచించండి, మీ

సంఘకాపరి సంఘం లేకుండా తనను తాను సంఘకాపరిగా పిలుచుకున్నట్టుగా. మీరు దేనికి పిలవబడ్డారో అది చేస్తే చాలు, మీ పిలుపు మీ పరిచర్య వాటికవే వెల్లడవుతాయి. ప్రజలకు మీ ఫలాలు కనబడినప్పుడు మీరెటువంటి వృక్షమో వారే గుర్తిస్తారు!

- మిమ్మల్ని మీరే ముందు వరసలోకి త్రోసుకోకండి. ఎవరైనా మిమ్మల్ని ఆహ్వానించేవరకు వేచి చూడండి. ఎవరైనా గొప్పవిందుకు మనల్ని ఆహ్వానించినప్పుడు, వారు మనల్ని చూచి మన దగ్గరకు వచ్చి మనల్ని ముందుకు ఆహ్వానించేవరకు మనం చివరలోనే ఉండాలని యేసు బోధించాడు. ఎవరైనా మనల్ని ఆహ్వానించడం మనకు గౌరవాన్నిస్తుంది. మీకు శ్రావ్యమైన స్వరం ఉందనుకోండి, లేదా వాద్యపరికరాల్ని వాయించగల నైపుణ్యం ఉందనుకోండి - ఊరికే ముందుకు వెళ్లి మీరెంత గొప్ప గాయకుడో మీరెంత గొప్పగా వాద్యపరికరాల్ని మీటగలరో పదేపదే చెప్పకండి. మీ సామర్థ్యాల గురించి కేవలం తెలియజేయండి, వారు మిమ్మల్ని పిలిచేవరకు వేచి చూడండి. మీరు పాడే అవకాశం లేదా వాద్యపరికరాల్ని మీటే అవకాశం వచ్చేవరకు క్రమం తప్పకుండా అభ్యాసం చేస్తూనే ఉండండి, ఆరాధనకు హాజరవుతూనే ఉండండి.
- మీరు మీ సంఘకాపరికి, మీ సంఘనాయకులకు జవాబుదారులుగా ఉండండి. సూచనలు పాటించండి, సంఘనియమాల ప్రకారం నడవండి. దేవుడు యావత్‌సంఘాన్నెలా నడిపించాలని కోరు కుంటున్నాడో ఆయన ఉద్దేశాల్ని మీలో ఉన్న అత్యుత్సాహం పాడుచేయకూడదు.
- మీ ప్రతిఫలంకొరకు ప్రభువుపైపు చూడండి. చాలా మంది తమ సంఘకాపరులనుండి ప్రతిఫలం రావాలని, అంటే వేదికమీదనుండి తమకు గుర్తింపు కలగాలని, ఏదో ఒక విధమైన ప్రశంస తమకు దక్కాలని కోరుకుంటుండవచ్చు.

## సమర్పణను తెలియజేయండి

**2 తిమోతికి 2:2**

**నీవు అనేక సాక్షులయెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకును సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము.**

- సామర్థ్యం కంటె నమ్మకత్వం చాలా ముఖ్యమైనది. సంఘకాపరి నమ్మకస్థులైన వారికోసం చూడడం జరుగుతుంది. *“నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా కలుగును ధనవంతుడగుటకు ఆతురపడు వాడు శిక్షనొందకపోడు”* (సామెతలు 28:20).
- మీరు బాధ్యతను స్వీకరించినప్పుడు దానిపట్ల నమ్మకంగా ఉండండి. ఉదాహరణకు, మీరు ప్రతి ఆదివారంనాడు 30 నిమిషాలు ముందుగా వచ్చి దేవాలయాన్ని, ఆవరణను శుభ్రంచేస్తానని అంగీకారం తెలిపినప్పుడు దయచేసి ఆ పని ప్రతి ఆదివారం నాడు చేయవలసి ఉంటుంది. మీ

పనిలో మీరు నమ్మకంగా ఉండండి, నమ్మదగినవారుగా ఉండండి. మీ పనికి ఎవరూ మీకు ఏమీ చెల్లించక పోయినాగానీ, మీరు స్వచ్ఛందంగా వచ్చినవారే అయినప్పటికీ నమ్మదగిన స్వచ్ఛంద కార్యకర్తగా ఉండండి.

- మీరు సహాయం చేయడానికి సాధ్యపడని కొన్ని పనులు అనుకొనకుండానే ఎదురుపడవచ్చు, మీరు చేయలేరని కూడా మీ సంఘకాపరికి తెలిసి ఉండవచ్చు. ఒకవేళ మీరు వాటిని చేయలేనప్పుడు, వీలైనంత ముందుగా మీ సంఘకాపరికి మీ అశక్తత గురించి తెలియజేయండి.

- మీరు చేస్తున్న పనిని ఆనందించండి. విసుక్కుంటూ పనులు చేసే వ్యక్తి ఆహ్లాదాన్నివ్వలేడు. మీరు చేస్తున్న పని మీకు సంతోషాన్నివ్వకపోతున్నట్లయితే, మీరు దాన్ని చేయకపోవడమే ఉత్తమం.

- మీరు చేసే పని ప్రభువు కోసం చేయండి, సంఘకాపరి కోసం కాదు. మీరు సంఘకాపరిని సంతోషపెట్టడానికి చేయడంలేదని, ప్రభువును సంతోషపెట్టడానికి మాత్రమే చేస్తున్నారని గుర్తుంచుకోండి.

## పట్టుదలతో శ్రేష్టత్వాన్ని కనబర్చండి

- మీరు ఏ పని చేసినాగానీ, మెరుగుగా చేయండి. మీకున్నవాటిలో శ్రేష్టమైనదాన్ని ప్రభువుకు ఇవ్వండి. “నేనొక స్వచ్ఛంద కార్యకర్తనే గదా. నేను కేవలం పరిచర్య కోసం మాత్రమే చేస్తున్నాను గదా” అని మనలో అనేకులు చాలా సార్లు ఆలోచిస్తుండవచ్చు. అది మీ వైఖరి కాకూడదు. మీరు ప్రభువు కోసం దేన్నైనా చేస్తున్నప్పుడు, బాగాచేయండి, దేవుడు మీకిచ్చిన సామర్థ్యాల ప్రకారం ఉత్తమంగా చేయండి. మీలో ఉన్న శ్రేష్టత్వానికి దేవుడు అర్హుడే!

## రాజ్యనిర్మాతలుగా ఉండండి

- మీరు సేవిస్తున్నప్పుడు, ఏదో ఒక స్థానిక సంఘానికి మీరు సేవచేయడం కాదు గానీ దేవుని రాజ్యాన్ని నిర్మిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోండి. మీరు స్థానిక సంఘంలో భాగం అయినప్పటికీ మీరు చేస్తున్న పని రాజులకు రాజు కోసం అనే విషయాన్ని గుర్తుంచుకోండి. మీరు ఆయన రాజ్యాన్ని నిర్మించడం కోసం పనిచేస్తున్నారు. మీరు సేవిస్తున్న స్థానిక సంఘం పేరును మించి దానిపైపు చూడండి, స్థానికసంఘం కేవలం పేరు మాత్రమే.

- స్వార్థాన్ని, స్వప్రయోజనాల్ని ప్రక్కన పెట్టండి. ఏం చేసినా మీ స్థానిక సంఘం గొప్పతనం కోసం మాత్రమే చేయకండి. మీరు దేవుని రాజ్యాన్ని ముందుకు తీసుకొని వెళ్లడడం కోసమే ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోండి. అన్ని సమయాల్లోను క్రీస్తును మహిమపర్చండి.

- పరిచర్యలో ఉన్నవారి మధ్య ఐకమత్యాన్ని, ఇతర పరిచర్యల్ని, ఇతర సంఘాల్ని ప్రోత్సహించండి. ఇతర స్థానిక సంఘాలనుండి వచ్చిన విశ్వాసులతో సహవాసం చేయడానికి భయపడకండి. రాజ్యనిర్మాతగా ఉండండి. దేవుని రాజ్యనియమాల నేపథ్యంలో ఆలోచించండి. మీ మధ్య క్రీస్తు మహిమ పొందేలా మీరెలా దేవుని రాజ్యనిర్మాణంలో పాలుపంచుకొనగలరో, సంఘాలకు పరిచర్యలకు ఆవల మీరెలా పనిచేయగలరో మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.

# 3
# మీ సంఘకాపరి మానవమాత్రుడు

సంఘకాపరి కూడా మానవమాత్రుడేననే విషయాన్ని కొన్నిసార్లు ప్రజలు మర్చిపోతుంటారు– వారిలాగానే భావోద్వేగాలు గల మనిషి అని మర్చిపోతుంటారు! (సంఘకాపరికి బిర్యానీ చాలా ఇష్టమైనదిగా ఉండవచ్చు!) సంఘకాపరి కూడా మనిషి అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇక్కడ కొన్ని ఆచరణీయ సూచనలివ్వ బడ్డాయి:

- ఏ మనిషి గురించి గొప్పగా ఆలోచించకూడదు. కొంతమంది తమ సంఘకాపరిని "క్రిస్టియన్ సూపర్ స్టార్" లాగా భావిస్తారు, మరికొంతమంది తమ సంఘకాపరిని "సూపర్ మ్యాన్" లాగా భావిస్తారు. ఇక్కడొక సరళమైన సత్యం ఉంది. మీ సంఘకాపరి సూపర్ స్టార్ కాదు, సూపర్ మ్యాన్ అసలే కాదు, అందుచేత మీ సంఘకాపరిని సూపర్‌స్టార్‌డమ్‌తో "అభిషేకం" చేయకండి. ఏ మనిషి గురించి ఉన్నతంగా ఆలోచించడం దైవభక్తి లేకపోవడంతో హితకరమైన వైఖరి లేకపోవడంతో సమానం. దేవుడు నియమించిన నాయకత్వానికి గౌరవమర్యాదలివ్వండి గానీ, ఏ మనిషికీ స్థాయిని మించిన ప్రాముఖ్యత నివ్వనక్కర్లేదు.

**1 కొరింథీయులకు 3:21**
**కాబట్టి యెవడును మనుష్యులయందు అతిశయింపకూడదు; సమస్తమును మీవి.**

**1 కొరింథీయులకు 4:6**
**సహోదరులారా, మీరు మమ్మును చూచి, లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింప కూడదని నేర్చుకొని, మీరొకని పక్షమున మరియొకనిమీద ఉప్పొంగకుండునట్లు, ఈ మాటలు మీ నిమిత్తమై నా మీదను అపొల్లో మీదను పెట్టుకొని సాదృశ్యరూపముగా చెప్పియున్నాను.**

- మీ సంఘకాపరి మీద అవసరాన్ని మించి ఆధారపడకండి. మీరు స్వంతంగా ఆత్మసంబంధంగా ఎదుగుతూ ప్రభువులో మీ స్వంత నడక నడవవలసి ఉన్నారు. మీ సంఘకాపరి మీకు సహాయం చేయడానికున్నప్పటికీ, ప్రతి విశ్వాసీ ప్రభువుతో వ్యక్తిగతమైన అన్యోన్యసంబంధాన్ని పెంపొందించు కోవాలి. మీకు మీరే దేవుని వాక్యాన్ని పఠించి ధ్యానంచేసి వాక్యాన్నే మీ ఆత్మకు ఆహారంగా స్వీకరించండి. మీకు మీరుగా ప్రార్థించడం నేర్చుకోండి, దేవునిలో విశ్వాసాన్ని పెంపొందించుకోండి. ఆత్మసంబంధంగా శిశువు స్థాయినుండి పైకి ఎదగండి, ఇతరుల్ని విశ్వాసంలోకి నడిచేలా సహాయ పడే తండ్రిగా లేదా తల్లిగా ఎదగండి.

- మీ అభిషేకం దేవునినుండి కలుగుతుంది. అభిషేకం పొందిన నాయకులనుండి ఆత్మసంబంధమైన

నిక్షేపణం కలుగుతుందనే విషయం నిజమే అయినప్పటికీ, అంతిమంగా మీ అభిషేకం దేవునినుండి మాత్రమే కలుగుతుందనే విషయాన్ని గుర్తుంచుకోండి. అభిషేకం దేవునిదే. సంఘకాపరి ఎటువంటి అభిషేకాన్ని పొందారో అచ్చంగా అదే అభిషేకాన్ని మీరు పొందాలని లేదు. దేవుడు మీకు ఆత్మ సంబంధమైన వరాల ననుగ్రహిస్తాడు, మీలో ఉన్న వరాల్ని మీరు పెంపొందించుకోవాలి. మీ సంఘకాపరి అభిషేకం మరియు సంఘకాపరిగా ఉండడంలోని పదవీబాధ్యత మీరు ప్రభువునుండి పొందినవాటికి క్షేమాభివృద్ధినిస్తాయి.

**యోహాను 3:27**

**అందుకు యోహాను ఇట్లనెను –తనకు పరలోకమునుండి అనుగ్రహింపబడితేనేగాని యెవడును ఏమియు పొందనేరడు.**

**2 కొరింథీయులకు 1:21**

**మీతో కూడ క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే.**

- తీర్పుతీర్చడానికి త్వరపడకండి. మీరు కోరుకున్న విధంగా లేదా ఎదురుచూచిన విధంగా ఇతరులు లేకపోవడం లేదా ఇతరులనుండి ఎక్కువగా ఎదురుచూడడం, అవాస్తవికమైనవాటిని కోరుకొనడం ఇతరుల గురించి విమర్శనాత్మకంగా ఉండడానికి, వారిని సులువుగా తిరస్కరించడానికి కారణాలు, సంఘకాపరుల్ని విమర్శించడానికి వారిని విడిచిపెట్టి వెళ్లడానికి కూడా కారణాలు ఇవే. ఆల్ పీపుల్స్ చర్చిలో సంఘస్థులు మాకు ఆసరాగా ఉండడం, మమ్మల్ని అర్థంచేసుకొనడం మాకు దీవెనకరమైన విషయం. ఏదేమైనా, ఒక గమనిక - త్వరపడి మీ సంఘకాపరిని విమర్శించకండి. మీ సంఘకాపరి చేస్తున్న పని ఇంకా జరుగుతూనే ఉంది, మీపని లాగానే, భవన నిర్మాణం కొనసాగుతున్నట్టుగానే. అందుచేత దయచేసి కలగాపులగమైనవాటిని మన్నించండి, దయచేసి ఓర్పు వహించండి.

**1 కొరింథీయులకు 4:3-5**

**3 మీ చేతనైనను. ఏ మనుష్యుని చేతనైననునేను విమర్శింపబడుట నాకు మిక్కిలి అల్పమైన సంగతి; నన్ను నేనే విమర్శించుకొనను.**

**4 నాయందు నాకు ఏ దోషమును కానరాదు; అయినను ఇందువలన నీతిమంతుడనుగా ఎంచబడను, నన్ను విమర్శించువాడు ప్రభువే.**

**5 కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చువరకు, దేనిని గూర్చియు తీర్పుతీర్చకుడి, ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలు పరచునప్పుడు, ప్రతి వానికిని తగిన మెప్పు దేవునివలన కలుగును.**

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాప రహిత జీవితం గడిపాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు, ఆయన చేసిన పనులు, అన్నీ దేవుని మాటలే, దేవుని కార్యాలె. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, బాగుచేశాడు, శ్రమలో ఉన్నవారిని ఆదుకున్నాడు, గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు. కుంటివారిని నడిపించాడు. ప్రతివిధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్తపరిచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి వేలాదిమంది ఆకలిని తీర్చాడు. తుపానులను అణిచాడు. ఇంకా అనేక అద్భుతాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ ప్రజలు బాగుండాలనీ, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.**

దేవుడు మానవునిగా మారి మన లోకానికి రావాలని ఎందుకు నిర్ణయించుకున్నాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనమంతా పాపం చేసి, మనల్ని సృజించిన దేవునికి అంగీకారం కాని పనులు చేసాము. దేవునికి, మనకి మధ్య దాటలేని ఒక గొప్ప గోడలాగా ఉంది పాపం. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునినుండి మనల్ని వేరు చేస్తుంది. మనల్ని సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకమంది ఈ ఖాళీని ఇతరమైన వాటితో నింపుకుంటానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక పలితం దేవునినుండి శాశ్వతంగా వేరు కావడం. దేవుని నాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో శాశ్వతంగా వేరై నరకానికి వెళ్ళడం.

కానీ, శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి తిరిగి దేవుని దగ్గరకు వెళ్ళగలం. “పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము” అని బైబిల్ చెబుతుంది (రోమీయులకు 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు సర్వలోక పాపాల కోసం యేసు వెల చెల్లించాడు. మూడు రోజుల తరువాత ఆయన తిరిగి లేచినప్పుడు తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, పరలోకానికి తిరిగి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయ గలవాడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన మానవ జాతినంతటికీ పాపం నుండీ దాని నిత్య శిక్ష నుండీ

విడుదల కోసం మార్గం ఏర్పరచడానికి వచ్చాడు. ఆయన పాపులను రక్షించడానికి, అంటే నీవంటి, నావంటి వారిని పాపం నుండి నిత్యమరణం నుండి విడిపించడానికి వచ్చాడు.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి మనం ఒక్క పని చేస్తే చాలని బైబిల్ చెబుతుంది. ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణ హృదయంతో ఆయనలో విశ్వాసముంచడం.

**"ఆయనయందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాప క్షమాపణ పొందును" (అపొస్తలుల కార్యములు 10:43).**

**"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు" (రోమీయులకు 10:9).**

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తులో విశ్వాసముంచితే నీ పాపాలకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీకోసం చేసిన కార్యంలో విశ్వాసం ఉంచడానికి నిర్ణయం తీసుకోడానికి సహాయపడే చిన్న ప్రార్థన ఈ కింద ఉంది. యేసు నీ కోసం చేసినదానిని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోడానికీ నీ పాపక్షమాపణ పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయపడుతుంది. ఈ పార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీవు నీ స్వంత మాటలలో కూడా ప్రార్థించవచ్చు.

*"ప్రియమైన యేసు ప్రభువా, నీవు నీ సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు. నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు తమ పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*"నేడు నీలో విశ్వాసముంచడానికీ నీవు సిలువపై నా పాపాలకోసం మరణించి తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించుకోలేను. మరొక మానవుడు ఎవడూ నన్ను రక్షించ లేదని నేనెరుగుదును. నాకై నేను నా పాపాలకు క్షమాపణ సంపాదించుకోలేను.*

*"ఈ రోజు నీవు నాకోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, నీవు మరణం గెలిచి తిరిగి లేచావనీ నా హృదయంలో నమ్మి, నా నోటితో ఒప్పుకుంటున్నాను. నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాప శుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*"యేసూ, నీకు స్తోత్రాలు! నిన్ను ప్రేమించడానికీ, నిన్ను మరింతగా ఎరగడానికీ, నీకు నమ్మకస్తునిగా జీవించడానికీ నాకు సహాయం చేయి, ఆమెన్!*

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి) ద్వారా మేము బెంగళూరు నగరంలో ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ దేవుని స్వరంగా పని చేయాలన్నది మా దర్శనం.

ఆల్ పీపుల్స్ చర్చ్ యేసును ప్రేమించే, వాక్యంపైన దృష్టి ఉంచే, ఆత్మ నింపుదలతో నిండిన ఒక కుటుంబ సంఘం, ఒక తీర్చిదిద్దే స్థలం, ఒక మిషనరీ కేంద్రం, ఒక ప్రపంచ వ్యాపిత సంస్థ.

- **ఒక కుటుంబ సంఘంగా:** క్రీస్తు కేంద్రిత సహవాసంలో ఒక సమాజంగా కలిసి వృద్ధి చెందుతూ దేవుని సహవాసంగా ఒకరి కోసం ఒకరు శ్రద్ధ వహిస్తూ ఉంటాం.
- **ఒక తీర్చిదిద్దే సెంటర్ గా:** మేము ప్రతి విశ్వాసి విజయవంతంగా జీవిస్తూ క్రీస్తు సారూప్యం లోకి పరిణతి చెందుతూ వారి జీవితాల్లో దేవుని సంకల్పాన్ని నెరవేర్చేవారుగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తాం.
- **ఒక మిషనరీ కేంద్రంగా:** మేము మా నగరంలో, మా దేశంలో, ఇతర దేశాలలో దేవుని వాక్యం ద్వారా, పరిశుద్ధాత్మ అభిషేకంతో జరిగే అద్భుత కార్యాలతో కూడిన అర్థవంతమైన పరిచర్య చేస్తాం.
- **ఒక ప్రపంచ వ్యాపిత సంస్థగా:** మేము స్థానికంగా, ప్రపంచ వ్యాప్తంగా తమ ప్రాంతాలను ప్రభావితం చేసే దైవికమైన నాయకులను, ఆత్మాభిషేకంతో నిండిన సంఘాలను తయారు చేస్తాము.

ఎపిసిలో సంపూర్ణమైన రాజీ పడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మక బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవన్నీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్య కార్యాలతో, సూచక క్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1 కొరింథీయులకు 2:4,5; హెబ్రీయులకు 2:3,4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు! మా వస్తువు దేవుని వాక్యం! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి! మా భారం ప్రజలు! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత!

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియా లోని ఇతర ప్రాంతాల్లో కూడా మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్సైట్ **apcwo.org/locations** చూడండి. లేక **contact@apcwo.org** కి ఒక ఇమెయిల్ పంపండి.

# Free Publications

A Church in Revival
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change
Code of Honor
Divine Favor
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Giving Birth to the Purposes of God
God Is a Good God
God's Word
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus
The Night Seasons of Life
The Power of Commitment
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

ఒకదాని వెంట ఒకటి కొత్త పుస్తకాలు ప్రచురించ బడుతూనే ఉంటాయి. మా **apcwo.org/books** అనే వెబ్ సైట్ నుండి ఎపిసి క్రైస్తవ సాహిత్యాన్ని, pdf, ఆడియో, మరియు ఇతర విధానాల్లో ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. వాటిలో చాలా పుస్తకాలు ఇతర భాషల్లో కూడా లభ్యమౌతాయి. అలాగే ఉచితమైన ఆడియో, వీడియో ప్రసంగాలు, నోట్స్, అనేకమైన ఇతర వనరుల కోసం **apcwo.org/sermons** అనే వెబ్సైట్ ని దర్శించండి.

# క్రిసాలిస్ కౌన్సిలింగ్

ప్రజలు తమ జీవితాల్లో వివిధ సవాళ్ళను ఎదుర్కోడానికి క్రిసాలిస్ కౌన్సిలింగ్ సహాయపడుతుంది. వృత్తిపరమైన శిక్షణ, అనుభవం కలిగిన క్రైస్తవ కౌన్సిలర్లు దీనిలో సభ్యులుగా ఉంటారు.

అనేక రకాల జీవిత సవాళ్ళ గురించిన మా సేవలు అన్ని వయసులవారికీ అందించ బడతాయి,

**యుక్త వయస్సు వారు**
**వ్యక్తిగత సర్దుబాట్లు,**
**సంబంధాలలో ఎదురయ్యే సవాళ్లు,**
**చదువుల్లో వెనుకబాటు,**
**వృత్తి పరమైన అంశాలు.**
**కుటుంబాలు / దంపతులు: వివాహానికి పూర్వం, వివాహం తరువాత**
**తల్లిదండ్రులు / పిల్లలు / అన్నదమ్ములు / బయటి వ్యక్తులు**
**ప్రవర్తనా రుగ్మతలు, వ్యక్తిత్వ రుగ్మతలు**
**మానసిక / భావోద్రేక సమస్యలు**
**ఒత్తిడి / బెదురు / మద్యపానం / మాదకద్రవ్యాలు / ఆధ్యాత్మిక అంశాలు**
**జీవన శిక్షణ**

క్రిసాలిస్ కౌన్సిలింగ్ సేవలకు రుసుములు అందరికీ అందుబాటులో ఉంటాయి.

శిక్షణ పొందిన మా కౌన్సిలర్ తో అప్పాయింట్మెంట్ కోసం

**chrysalislife.org** అనే ఆ వెబ్ సైట్ చూడండి.

**ఫోన్:** +91-80-25452617 లేక ఇండియాలో 1-800-300-00998 కి కాల్స్ ఉచితం

**ఇమెయిల్: counselor@chrysalislife.org**

క్రిసాలిస్ కౌన్సిలింగ్ ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ ఔట్రీచ్ వారి ఒక పరిచర్యా విభాగం.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి, ఇండియా అంతటా ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఏ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు, సంవత్సరం పొడవునా జరిగిస్తుంటాం. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.

ఒకసారి, లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించబడుతుంది.

మీరు మీ కానుకను చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా “ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు” పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక మా బ్యాంక్ ఎక్కౌంట్ కి నేరుగా ట్రాన్స్ఫర్ చేయడం ద్వారా జమ చేయవచ్చు.

**Account name:** All Peoples Church

**Account Number:** 0057213809

**IFSC Code:** CITI0000004

**Bank:** CITI Bank N.A. No.5, M.G. Road Bengaluru, Karnataka – 560001

**గమనిక:** అల్ పీపుల్స్ చర్చ్ ఇండియాలోని బ్యాంక్ అక్కౌంట్ ల ద్వారా పంపే కానుకలను మాత్రమే స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానికి వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం మా వెబ్ సైట్ **apcwo.org/give** లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

**మీకు మా కృతజ్ఞతలు. దేవుడు మిమ్మల్ని దీవించును గాక!**


## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజ్

ఆల్ పీపుల్స్ చర్చ్ అండ్ బైబిల్ ట్రైనింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా, ఆత్మ నింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావ నిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచక క్రియలు, ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలోనుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ అభిషేకం, దేవుని సన్నిధి, ఆయన సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. ఇక్కడ శిక్షణ పొందిన అనేకమంది యువతీ యువకులు తమ జీవితాల్లో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయలు వెళ్ళారు.

మేము అందించే కోర్సులు

- సర్టిఫికేట్ ఇన్ థియాలజి & క్రిస్టియన్ మినిస్ట్రీ లో ఒక సంవత్సరం కోర్సు (సి.టి.హెచ్.)
- డిప్లొమా ఇన్ థియాలజి & క్రిస్టియన్ మినిస్ట్రీ లో రెండు సంవత్సరాల కోర్సు (డి.టి.హెచ్.)
- బ్యాచిలర్ ఇన్ థియాలజి & క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల కోర్సు (బి.టి.హెచ్.)

**వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 12.00 వరకు** క్లాసులు జరుగుతాయి. మూడు విధాలుగా మేము ఈ కోర్సులు అందిస్తున్నాము.

- **ఆన్ క్యాంపస్:** వ్యక్తిగతంగా క్యాంపస్ లో జరిగే క్లాసులు.
- **ఆన్ లైన్:** ఆన్ లైన్ లో నేరుగా జరిగే క్లాసులు
- **ఇలెర్నింగ్:** మీ స్వంత సమయాల్లో మా ఆన్ లైన్ పోర్టల్ apcbiblecollege.org/elearn ద్వారా

ఆన్ లైన్ లో దరఖాస్తు చేయడానికి, కాలేజి కార్యక్రమాలు, ప్రవేశం, విధి విధానాలు, బోధనా ఫీజులు మొదలైన వివరాల కోసం, అప్లికేషను ఫారం డౌన్లోడ్ చేసుకోడానికి apcbiblecollege.org ని దర్శించండి.